ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సర్వీసెస్ వెల్ఫేర్ - ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం – ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘానికి 2018-2019 ఆర్థిక సంవత్సరానికి క్రీడలకు వార్షిక గ్రాంటుగా రూ.10.00 లక్షలు (అక్షరాల పది లక్షల రూపాయిలు) మంజూరు – ఉత్తర్వులు – జారీ చేయడమైనది.

సాధారణ పరిపాలన (సర్వీసెస్ వెల్ఫేర్) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం. **235**, తేది : 01-02-2019.

ఈ క్రింది వాటిని

చదవండి:-

1) జి.ఓ..ఎం .ఎస్ .నెం .57, సాధారణ పరిపాలన (ఎస్.డబ్లు్య) శాఖ, తేది 03.04.2018..

2) అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం సంఘం వారి దరఖాస్తు తేది 22.01.2019.

>><<

ఉత్తరువు:-

అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం సంఘం వారు, పైన పేర్కొన్న దరఖాస్తు 2 లో, రూ.6.50 లక్షల నుండి రూ..10.00 లక్షలకు (క్రీడలకు వార్షిక గ్రాంటును ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘానికి పైన పేర్కొన్న జి.ఓ 1లో పెంచిన ప్రకారము 2018-19 సంవత్సరానికి మంజురుచేయవలసినదిగా కోరియున్నారు..

2. పైన 2లో సూచించిన దరఖాస్తును ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, 2018-19 వార్షిక సంవత్సరానికి క్రీడలకు గ్రాంటుగా రూ.10,00,000/- (అక్షరాల పది లక్షల రూపాయిలు) పైన పేర్కొన్న జి.ఓ. 1 లో సూచిoచిన ప్రకారము ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సంఘానికి మంజూరు చేయటమైనది.

౩.. (2) వ పేరాలో మంజూరు చేసిన వ్యయాన్ని "ఎం హెచ్ .2052 – ఎంహెచ్ – 090 – ఎస్ హెచ్ – (12) క్రీడలు, ఆటలు కొరకు ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సర్వీసు సంఘమునకు సహాయము - 310 – సహాయ గ్రాంట్లు - 312 – ఇతర సహాయక గ్రాంట్లు" కు డెబిట్ చేసి 2018-19 ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెటు కేటాయింపు నుండి భరించాలి.

4.. ప్రభుత్వం వారు 2 వ పేరాలో మంజూరుచేసిన సొమ్మును ఉద్యోగులకు క్రీడలు నిర్వహించుటకును / ఉద్యోగ క్రీడాకారుల నైపుణ్యమును పెంచుటకు / క్రీడల మౌళిక సదుపాయాలు మెరుగుపరచుటకు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం సంఘం ఖర్చు చేయవలసి ఉంటుంది. అధ్యక్షులు / ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సచివాలయం సంఘం వారు పైన పేర్కొన్న వాటికి సంబందించి వినియోగ సర్టిఫికేట్, ఆడిట్ , అకౌంట్స్ ఒరిజినల్ బిల్లులు సమర్పించ వలసి ఉంటుంది. ఆవిధముగా సమర్పించని ఎడల మంజూరు చేసిన సొమ్ము మొత్తము తిరిగి అధ్యక్షులు /కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సచివాలయం సంఘం వారి నుండి రాబట్టు కొని, తదుపరి ఏ విధమైన గ్రాంట్ ఇన్ ఎయిడ్ మంజూరు చేయకుండా మరియు తగు చర్య తీసుకోబడుతుంది.

5. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ .సి) శాఖ వారు 2 వ పేరాలో మంజూరు చేసిన సొమ్మును డ్రా చేసి ఆంధ్ర ప్రదేశ్ సచివాల సంఘానికి చెందిన బ్యాంకు ఎకౌంటు నెం. 52088417721,, ఐఎఫ్ఎస్.సి కోడ్ : ఎస్ బిఐ ఎన్ 0018884, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సెక్రటేరియట్ బ్రాంచ్ , వెలగపూడి కు చెల్లిస్తూ, సాధారణ పరిపాలన (సర్వీసెస్ వెల్ఫేర్) శాఖకు సమాచారాన్ని తెలియ జేయాలి .

6.. జి..ఓ.ఆర్.టి.నెం..1141, సాధారణ పరిపాలన (ఓ.ఎం.III) శాఖ, తేది 24.05.2018 ప్రకారముగా ఈ ఉత్తర్వులకు ఆర్థిక శాఖ సమ్మతి అవసరము లేదు.

7. ఈ జి.ఓ డబ్లు్యడబ్లు్యడబ్లు్య.ఎపి.జిఓవి.ఇన్/జిఓఐఆర్ వెబ్ సైట్ లో లభ్యంగా ఉంది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) &

ప్రభుత్వ కార్యదర్శి (సర్వీసులు) (ఎఫ్ఎసి)

.వీరికి:

అధ్యక్షులు /ప్రధాన కార్యదర్శి, ఎ.పి. సచివాలయ సంఘము , సెక్రటేరియట్ బిల్డింగ్, వెలగపూడి,

సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ .సి) శాఖ.+

అకౌంటెంట్ జనరల్ వారికి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

డిప్యూటీ పే & అకౌంట్స్ ఆఫీసర్, సెక్రటేరియట్ బ్రాంచ్, వెలగపూడి.

పే & అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

డైరెక్టర్ అఫ్ ట్రేసరీస్ & అకౌంట్స్, విజయవాడ

దీని ప్రతిని:

ఫైనాన్సు (ఎఫ్ ఎం యు .జి ఎ డి.1) శాఖ.

కార్య దర్శి (సర్వీసెస్) వ్యక్తిగత కార్యదర్శికి

// ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి